

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 03, జూలై 2025 పేజీలు - 8


### అందరి సహకారంతో

# నల్గొండ జిల్లాను ముందుకు తీసుకు వెళ్లేందుకు తన వంతు కృషి చేస్తా

**- జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టి మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ - ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం పక్షం రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం**

**- ఎస్ఎల్‌విసి పునర్ ప్రారంభానికి కృషి చేస్తా**




*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

నల్గొండ జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో నల్గొండ జిల్లాను ముందుకు తీసుకు వెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వ్యవసాయ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని, ప్రతిరోజు రైతులకు సంబంధించిన అంశాలపై మండల స్థాయి అధికారులతో జిల్లా అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. రైతు భరోసా, రైతు బీమా, ఎరువులు, విత్తనాల విషయంలో ప్రత్యేక దృష్టి నిలపాలని చెప్పారు. గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని, అలాకాకుండా తమ ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రైతు భరోసా వంటి ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్ ప్రాజెక్టులు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు శాసనసభ్యుల విజ్ఞప్తుల మేరకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి పక్షం రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాడ ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా తుంగతుర్తి నియోజకవర్గం, తిరుమలగిరిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అప్పటివరకు రేషన్ కార్డుల కై వచ్చిన దరఖాస్తులన్నింటిని ఈనెల 13 లోగా పరిశీలించి అర్హులైన వారందరినీ ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి ఉమ్మడి జిల్లాను ఒక స్థాయికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రాజక్టు లన్నింటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, ప్రాజెక్టుల భూసేకరణ పై శాసనసభ్యులు ప్రత్యేక దృష్టి నిలపాలని కోరారు. ఎస్ఎల్బీసీ పనుల పునః ప్రారంభానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని, భారత సైన్యం లో పనిచేసిన అధికారులను డిప్యూటేషన్ పై తీసుకొని ఎలక్ట్రో మాగ్నెటిక్ లీడర్ సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిండి, హెచ్ఎల్‌సి లైనింగ్, నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ బునియాధిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువలను పూర్తి చేస్తామని అయితే వీటి భూసేకరణను పూర్తి చేసే విషయంపై శాసనసభ్యులు దృష్టి నిలపాలని కోరారు. అధికారులు ఆయా పథకాలకు లబ్ధిదారులు ఎంపికలో అవినీతికి ఆస్కారం లేకుండా చూడాలని, నిజాయితీ, పారదర్శకతతో ప్రజలకు కనిపించేలా పని చేయాలని, నెలలో రెండుసార్లు సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్‌బి ద్వారా నల్గొండ జిల్లాకు ఎక్కువ నిధులు తేవడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానని 45 కోట్లతో సంగెం బ్రిడ్జికి మంజూరు ఇవ్వడం జరిగిందని, నల్గొండ-మల్లేపల్లి-దేవరకొండ రహదారులను హామ్ రోడ్ కింద మంజూరు చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 1200 కోట్ల రూపాయలతో అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు హాం పథకం కింద డబుల్ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని, పంచాయతీరాజ్

మిగతా 3లో

# రూ.12 వేల కోట్లతో డబల్ రోడ్డు నిర్మాణం

**రాష్ట్ర రోడ్లు, బోనాలు, సినిమా ఆటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**


*నల్గొండ జిల్లా బ్యూరో*



రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు 12000 కోట్ల రూపాయలతో హ్యామ్ విధానంలో డబుల్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ రహదారి పనులకు ఆగస్టు మొదటి వారంలో టెండర్లను పిలువనున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష అనంతరం 6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ హ్యామ్ విధానంలో మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాల డబుల్ రోడ్డు నిర్మాణానికి గాను గత క్యాబినెట్లో ఆమోదం పొందడం జరిగిందని, ఇందులో భాగంగా కాంట్రాక్టర్ 40%, బ్యాంకు ద్వారా 60 శాతం రుణం తీసుకుని రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ విషయంపై గురువారం ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నామని, ముందుగా 10 ప్యాకేజీలకు సంబంధించి 3000 కోట్ల రూపాయలతో పనులకు టెండర్లు పిలువనున్నామని, మొదటి దశలో 5190 కోట్లతో, రెండవ దశలో 7000 కోట్లతో పనులు చేపట్టనున్నామని తెలిపారు. హ్యామ్ విధానం 7 రాష్ట్రాల్లో అమల్లో ఉందని, మన రాష్ట్రంలో పంచాయతీరాజ్ ద్వారా కూడా 15 వేల కోట్ల రూపాయలతో, మొత్తం 29 వేల కోట్ల రూపాయలతో హ్యామ్ రోడ్లు నిర్మించనున్నామని చెప్పారు. ఆర్ అండ్ బి శాఖలో ఖాళీగా ఉన్న 150 ఏఈల నియామకానికి టీజీఎస్‌ఎస్సీకి నివేదించినట్లు చెప్పారు. నల్గొండ జిల్లాకు ఆర్ అండ్ బి ద్వారా 12000 కోట్ల రూపాయల పైనే నిధులు ఇవ్వడం జరిగిందని, రహదారులపై ఏ ఒక్క ప్రమాదం జరగకుండా అరికట్టాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో విద్య, ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైతుల సంక్షేమతో పాటు జిల్లా అభివృద్ధి చర్యలు తీసుకుంటామని, సంక్షేమంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు రాబోయే రోజుల్లో వారి కాళ్లపై వారు నిలబడే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, అండ్‌బి ఎస్‌ఈ వెంకటేశ్వరరావు ఈఈలు, డిఈలు, అసిస్టెంట్ ఇంజనీర్లు ఉన్నారు.

# ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పై వేగంగా స్పందించాలి

**జిల్లా ఎస్పీ నరసింహ**




చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై పోలీసు యంత్రాంగం వేగంగా స్పందించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా స్పందించాలని పోలీస్ యంత్రాంగానికి సూచించారు మెగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజల సహాయ సహకారాలు అందించాలన్నారు అపరిచితులులకు నగదు చెల్లించాలంటే సైబర్ నేరగాళ్ల ఎత్తుగడలను గ్రహించి చేదించాలన్నారు ఎవరైనా నేరాలకు అలవాటు పడితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు పోలీస్ స్టేషన్లోని పరిసరాలను ఆయన పరిశీలించారు పోలీస్ స్టేషన్ డైరీ రిజిస్ట్రేషన్ రిజిస్టర్ పరిశీలన చేసి మండల పరిధిలోని తరచుగా నమోదవుతున్న స్థితిగతులను తెలుసుకున్నారు పోలీస్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు రహదారి బలోపేతం చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు ప్రజలు అత్యాశ పోవద్దని సైబర్ నేరాల బారిన పడద్దని ఏది ఊరికే రాదు అని గ్రహించాలన్నారు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలి అన్నారు. మద్యం మత్తులో బండ్లు నడప రాదని పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని వ్యవసాయ పనులకు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో చిలుకూరు మండల ఎస్ ఐ సురభి రాంబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ డిమాండ్

దామరచర్ల, మేజర్‌న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్ననాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పేద మధ్యతరగతి కుటుంబాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని విద్యార్థులు విద్యార్థినిలు వస్తాఉంటే అనేక సమస్యలతో ఈ విద్యా సంవత్సరం వారికి స్వాగతం పలుకుతుందని అన్నారు. దామరచర్ల మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కావున వెంటనే అన్ని ప్రభుత్వ పాఠశాలలో సరిపడా బాత్రూం సౌక ర్యం కల్పించాలని వాటర్ సౌకర్యం ఆటవస్తులు అందించాలని అన్నారు. విద్యా ర్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమస్యలు ప్రభుత్వ పాఠ శాలలో కూరుకపోతే పేద మధ్యతరగతి విద్యార్థులు ఏరకంగా చదువుకుంటారు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో దామరచర్ల మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమీక్ష సమావేశం

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దేశనాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ముగ్గులు పోసుకొని ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. మేస్త్రీలు మార్కెట్ ధర కంటే ఎక్కువగా లబ్ధిదారుల నుండి వసూలు చేయకూడదని ఒకవేళ వసూలు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం ఆదేశించిన కొలతల ప్రకారం బేస్మెంట్ 400 నుండి 600 అడుగుల వరకు మాత్రమే ఉండాలని, 12 ఎం ఎం స్టీల్ రాడ్లుతో మాత్రమే పిల్లర్ నిర్మించుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు ఇసుక కోసం ఇబ్బందులు పడవద్దని మండలంలో కాకుండా పక్క మండలంలో ఉన్న వాగులోనుండి ఇసుక రవాణాకు అనుమతిని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి సిమెంటుకలను వాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, హౌసింగ్ డిఇ శ్రీరాములు, హౌసింగ్ ఏఈ స్వర్ణ, పంచాయితీ కార్యదర్శి ఒగ్గ మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చదువు విజ్ఞానం నేర్చుకోవాలి అప్పుడే అన్ని సాధించవచ్చు

## డా॥ పెండెం కృష్ణ కుమార్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : సమాజ సేవకులు, పర్యావరణవేత్త డా,, పెండెం కృష్ణ కుమార్ అనంతారంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసి అవసరమైన జాతీయ నాయకుల చిత్రపటాలు సరస్వతి దేవి, ఫ్రీడమ్ ఫైటర్స్, సర్వేపల్లి రాధాకృష్ణ, శ్రీనివాస రామానుజన్, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్, నెహ్రూ, సమరయోధులు ప్రొఫెసర్ జయశంకర్ వంటి చిత్రపటాలు ఆట వస్తువులు క్రికెట్ బ్యాట్, చెస్ బోర్డ్ వాటర్ క్యాన్, మెడికల్ కిట్, వరల్డ్ మ్యాప్ ఇండియా మ్యాప్ తెలంగాణ మ్యాప్‌లు అందరికి 15 కేజీల బరువు మోయగల రీయుజబుల్ వాషబుల్ క్లాత్ సంచులు అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు వారి మానసికోల్లాసానికి విజ్ఞానం వికసించడానికి చదువు, విజ్ఞానముతో పాటు క్రీడలు శారీరక దృఢత్వంనకు, ఆరోగ్యముగా ఉండడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని కాబట్టి ప్రతి ఒక్కరు విధిగా విద్యార్థిని విద్యార్థులు ఆటలు ఆడటం అలవర్చుకోవాలని మంచి జ్ఞానాన్ని సంపాదించి దేశభక్తిని పెంచుకొని భవిష్యత్తులో గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ హెడ్మాస్టర్ రవీందర్ బాబు మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వ పాఠశాలలో సేవలందిస్తూ పర్యావరణము కొరకు లక్షల క్లాత్ బ్యాగులు తన సొంత నిధులతో ఇప్పటివరకు ఎన్నో సేవలు అందించి అన్ని తన సొంత నిధులతో చేయటం ఎంతో గొప్ప విషయమని కృష్ణకుమార్‌ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం రాజేశ్వరి, లక్ష్మయ్య, ఉపేందర్, ఏపీపీసి చైర్మన్ అలీమా బేగం మల్సూర్, విజయలక్ష్మి, పి.డి ప్రమీల మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలి

## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : అకాల వర్షాల రావడం వలన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్ వేసిన చోట మట్టి కుంగి పోవడం వలన ప్రజలకు రాక పోకలకు అంతరాయం కలుగుతున్నది అని కమిషనర్ కి ప్రజలు ఫిర్యాదు చేయడం జరిగినది. బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అట్టి ప్రదేశములో స్వయంగా పర్యవేక్షించి మున్సిపల్ ఇంజనీర్‌కి, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్‌కి వర్షాల కారణంగా పాడైన చోట యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని మట్టి, లేదా డస్ట్, మొరం వేయించి ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు.

# ఆర్.టి.ఐ కమీషనర్‌ను సన్మానించిన గ్రామీణ వైద్యులు

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలో ఆర్.టి.ఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డిని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరెడ్డి అయోధ్య రెడ్డి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత పదవి వరకు వెళ్లడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి పాల్గొన్నారు.

# హోమం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

## రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి రియాజ్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి రియాజ్ అన్నారు. బుధవారము భూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో 30 వేల గ్రంథాలయాలు ఉన్నాయని అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 600 గ్రంథాలయాలు ఉన్నాయన్నారు. ఇందులో ప్రధాన సమస్యగా సిబ్బంది కొరత ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రంథాలయాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ ఒక్క బుక్ కూడా కొనలేదని గ్రంథాలయాలను నిర్వీర్యం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలో గ్రంథాలయాలలో సిబ్బందికి నోటిఫికేషన్ వేయనున్నట్లు ఆయన తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భూధాన్ పోచంపల్లికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని పోచంపల్లి గ్రంథాలయాన్ని ఆదర్శ గ్రంథాలయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తడక వెంకటేశం, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుధీర్, రాపోలు జ్ఞానేశ్వర్, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, మక్తాల నరసింహ చింతకుంట్ల కృష్ణారెడ్డి, సుచిత్ర, సిబ్బంది శోభ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీయస్ ఎంఎస్పీ బృందం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం, సైదాపురం గ్రామం యాదాద్రి భువనగిరి జిల్లాకు మొట్టమొదటి సారి విచ్చేసిన జిల్లా ఇంచార్జీ మంత్రి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖామాత్యులు అడ్లూరి లక్ష్మణ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీయస్ ఎంఎస్పీ బృందంబుధవారం రోజు మంత్రి పదవి చేపట్టిన తర్వాత మొదటిసారిగా యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామానికి విచ్చేసిన ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖల మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్‌ని, ప్రభుత్వ విప్ స్థానిక ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యులు బీర్ల ఐలయ్యలను కలిసి దుషాలువతో శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి బృందం ప్రజా అభిమానం చూరగొని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మాదిగ పాల్గొని పుష్పగుచ్చమిచ్చి శాలువాలతో సన్మానించడం జరిగింది.

# క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేత

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత-నరసింహ గౌడ్ జన్మదినం సందర్భంగా గ్రామంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ బుధవారం వాలీబాల్ కిట్ ఇప్పియడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గోలి అరవింద్, అరూరి శివకుమార్, గ్రామ క్రీడాకారులు వడ్డేపల్లి ఉపేందర్, నూతనకంటి లింగస్వామి, నాగార్జున, అరుణ్, విక్కిఅజయ్, మనోజ్, మనీ, శివశంకర్, స్వామి, విష్ణు, నాని, రాజేష్ పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం పుస్తక ఆవిష్కరణ

## ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి రియాజ్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కార్యాలయంలోని ఆడిటోరియంలో తడక యాదగిరి సంక్షిప్తంగా పొందుపరచిన భారత రాజ్యాంగం పుస్తక ఆవిష్కరణను బుధవారము ఘనంగా నిర్వహించారు. ఈ పుస్తకావిష్కరణకు పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి రియాజ్, రాష్ట్ర నాయకులు తడక వెంకటేశం హాజరై భారత రాజ్యాంగం పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన భారత రాజ్యాంగం, అందులో సంక్షిప్తంగా పొందుపరిచిన విషయాలపై వివరించారు. భూదానోద్యమానికి నాంది పలికి భూదాన్ పోచంపల్లి చరిత్రను,ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చేనేతను గుర్చి ప్రశంసించి కొనియాడారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ తడక రమేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పదవ తరగతి ఫలితాలలో మండల టాపర్ గా నిలిచిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్, బ్యాంక్ వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ డైరెక్టర్లు ఏలే హరిశంకర్, సురపల్లి రమేష్, కొండమడుగు ఎల్ల స్వామి, రాపోలు వేణు, బిట్టు భాస్కర్, మక్తాల నరసింహ, రాపోలు జ్ఞానేశ్వర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేసిన తడక రమేష్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ జన్మదినం పురస్కరించుకుని బుధవారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, ఉపాధ్యాయులు, టిఆర్ యువసేన తదితరులు పాల్గొన్నారు.

# కన్న కొడుకే తండ్రిని గొడ్డలితో హత్య



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని విభళాపురం గ్రామంలో నిమ్మరబోయిన పొట్టి వెంకన్న (50) తన కుమారుడైన నిమ్మరబోయిన గంగయ్య మధ్య భూవివాదాలు చాలా రోజులుగా సాగుతున్నాయి. కాగా బుధవారం ఇరువురి మధ్య ఘర్షణలో తండ్రి పొట్టి వెంకన్నని గొడ్డలితో హత్య చేయడం జరిగింది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉండగా కేసు నమోదు చేసి విచారిస్తున్నట్టు ఎస్సై యాదవ్ రెడ్డి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో అస్సాం వాసి మృతి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండల పరిధిలో ఉన్న వెలిమినేడు గ్రామ శివారులో కారు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 7 గంటల సమయంలో అస్సాం రాష్ట్రానికి చెందిన ఇండిస్ కంపెనీలో సెక్యూరిటీ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న జింటు దత్త (31) రోడ్డు వెంట నడుచు కుంటూ వెళుతుండగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో ఎన్‌హెచ్-65 రోడ్డు పక్కన గల మద్రాస్ ఫిల్టర్ కాఫీ ఎదురుగా వచ్చే సరికి, నార్కట్ పల్లి వైపు నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న కారు డ్రైవరు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ రోడ్డు వెంట నడుచుకుని వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టగా మృతుని తలకు బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడని, మృతదేహాన్ని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ మామిడి రవి తెలియజేశారు.

# బైక్ అదుపుతప్పి గ్రిల్స్‌ని ఢీకోట్టి యువకుడి మృతి

కొండమల్లేపల్లి రూరల్, మేజర్‌న్యూస్ : మంగళవారం రాత్రి సమయంలో చింతకుంట్ల గ్రామానికి చెందిన ఐతరాజు అజయ్ బైక్ ఆక్సిడెంట్‌లో చనిపోవడం జరిగింది. అదే గ్రామానికి చెందిన ఐతరాజు అంజి కొండమల్లేపల్లికి పని ఉన్నందున బైకుపై కొండమల్లేపల్లి వచ్చి పనిముగిన అనంతరం తిరిగి తమ గ్రామానికి వర్షంలో వెళుతుండగా మార్గ మధ్యలో జనప్రియ పెట్రోల్ బంకు వద్దకు చేరుకున్న సమయంలో బైక్ అదుపుతప్పి పక్కనే ఉన్న ఇనుప గ్రిల్స్ ఢీకొట్టగా వెనకాల కూర్చొని ఉన్న ఐతరాజు అజయ్‌కి తలకి తీవ్రమైన గాయం అయ్యి అక్కడికక్కడే చనిపోయినాడు. బైకు నడుపుతున్న అంజికి కాళ్లకు చేతులకు రక్త గాయాలు అయినాయి. ఇట్టి సంఘటనపై మృతుని తల్లి ఐతరాజు అలివేలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొండమల్లేపల్లి ఎస్.ఐ అజ్మీర్ రమేష్ తెలిపారు.



# జిల్లాను ముందుకు తీసుకు వెళ్లేందుకు తన వంతు కృషి చేస్తా

రోడ్లను సైతం హామ్ కిందకు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బిసి, టన్నెల్ పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ,ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పై ప్రత్యేకంగా రివ్యూ చేస్తామని ఇన్చార్జి మినిస్టర్ జిల్లాకు ఎక్కువ సమయం కేటాయించాలని, ప్రాథమిక వైద్యం, విద్య ప్రభుత్వానికి అతి ముఖ్యమైనవని, వీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, విద్యలో భాగంగా ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ పనులను త్వరలోనే ప్రారంభం చేయనున్నామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలని, ఎస్డిఎఫ్ కింద ప్రతి ఎమ్మెల్యేలకు తక్షణమే ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించి టోకెన్లు రైజ్ చేయాలని ఎమ్మెల్యేలతో కోరారు. ఎనిమిది నెలల్లో నల్గొండ కలెక్టరేట్లో చేపట్టిన అదనపు బ్లాకు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. రాచకాలవల గుర్రపుడెక్కలతో నిండిపోయిందని, ఈ కాల్వ పై సమన్వయ లోపం ఉందని, అలాగే నిర్వహణకు నిధులు లేవని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చమల కిరణ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ చిత్రియాల్, రాములోరి బండ లిఫ్టల గురించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాళేశ్వరం 15వ ప్యాకేజీ 8 కిలోమీటర్ల కాలువ తవ్వితే 20 చెరువులకు నీరు వస్తుందని, అందువల్ల కొత్త డి పి ఆర్ కు అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే రుణమాఫీకి సంబంధించి ఏపీజీవీబీ బ్యాంకులో ఖాతాలు ఉన్న రైతులకు ఐఎఫ్ఎస్ సి కోడ్ సమస్య వల్ల నిధులు వెనక్కి వెళ్ళాయని, ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. బస్వాపూర్ పునరావస కేంద్రానికి నిధులు ఇవ్వాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరగా, నిధులు విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టు ట్రాన్స్కో బిల్లులను మంజూరు చేయాలని, గుర్రంపోడు బస్టాండు ఏర్పాటు విషయమై ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ 20 ఫీట్లు వెనక్కి జరపాలని, డొంకతండ, బోయ గూడెం గ్రామాలలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల స్వీకరించిన దరఖాస్తులు కనిపించడం లేదని, వెబ్సైట్ ను మరోసారి ఓపెన్ చేయించి ప్రజల నుండి మరోసారి దరఖాస్తులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కోరారు. రాచకాలువకు ఇన్చార్జి ఇంజనీరింగ్ అధికారిని నియమించాలని, రుద్రమదేవి చెరువు 800 మీటర్లు తీస్తే చెరువు నిండుతుందని అందువల్ల వీటిపై దృష్టి సారించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కోరిన మేరకు మంత్రి వెంటనే ఈ విషయంపై చర్య తీసుకుంటామని తెలిపారు. దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ పెండ్లిపాకల ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల భూసేకరణకు నిధులు మంజూరు చేయాలని, ఐటిపాముల భూసేకరణ పూర్తి చేయాలని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల కు శంకుస్థాపన చేయాలని, రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మునుగోడు పరిధిలోని శివన్న గూడెం ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయాలని, రెండో విడత ఎక్కువ మందికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ,ఇదివరకే బేస్మెంట్ నిర్మించుకున్న వారికి సడలింపు ఇవ్వాలని, సంస్థాన్ నారాయణపూర్‌లో ఇసుక కొరత ఉందని ఆ సమస్యను పరిష్కరించాలని, ప్రైవేట్ ఆస్పత్రులు, విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని కోరారు. సమావేశం ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, నీటిపారుదల ,విద్య, వ్యవసాయం, వైద్యం, ఆరోగ్యం, భూభారతి, మహిళా శక్తి, సంక్షేమం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశానికి వివరించారు. ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి , మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# బాల కార్మికుడికి విముక్తి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ధనావత్ బాబు కొత్తపేట తండాకు చెందిన వ్యక్తి బాల కార్మికుడిని పనిలో పెట్టుకుని బాలుడిచేత పిల్లర్ గుంతలు తీపిస్తుండగా ఆపరేషన్ ముస్కాన్ టీం 11 ఇన్చార్జి బనావత్ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ లక్ష్మణ్ తన టీం సభ్యులతో కలిసి అట్టి వెళ్లి బాల కార్మికుడిని పని నుండి విముక్తి కలిగించి పనిలో పెట్టుకున్న ధనావత్ బాబుపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడునని రూరల్ ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. ఎవరైనా బాల కార్మికులను ఎటువంటి పనిలో గాని పెట్టుకుంటే వారిపై చట్టారీత్య చర్య తీసుకోబడును అని పోలీసులు హెచ్చరించారు.

# రుణమేళాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - సుధా బ్యాంకు ఎం.డి పెద్దిరెడ్డి గణేష్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః సుధా బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రుణమేళాను పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుధా బ్యాంకు ఎం.డి పెద్దిరెడ్డి గణేష్ అన్నారు.బుధవారం పట్టణంలోని సుధా బ్యాంకులో నిర్వహించిన రుణమేళాలో పాల్గొని ఆయన మాట్లాడారు.సుధా బ్యాంకు ఆధ్వర్యంలో 16 రకాల రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. రుణమేళాలో వివిధ రకాల రుణాలను సులభంగా పొందేందుకు బ్యాంకు మేనేజర్, సిబ్బందిని కలిస్తే వారి అవసరాల మేరకు కాలయాపన చేయకుండా రుణాలను మంజూరు చేస్తారని తెలిపారు. రుణాల కోసం వివిధ బ్యాంకులకు వెళ్లితే దరఖాస్తును తీసుకుని పలు రకాల కారణాలతో నెలల తరబడి తిప్పుతున్న సందర్భంలో స్థానికంగా ఉన్న సుధా బ్యాంకు ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రజలతో సత్సంబంధాలు ఉండటంతో వారంలో రుణాలు మంజూరు చేస్తామన్నారు.అత్యవసరమైతే రెండు,మూడు రోజుల్లో కూడా రుణాల మంజూరు సహకరిస్తామన్నారు. ఇంటి మర్మత్తులకు, చేతి పనివృత్తిదారులకు 12 శాతం వడ్డీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. టర్మ్ రుణాలు, వాహన రుణాలు,వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గడ్డింగి సర్టిఫికెట్ రుణాలు, బంగారు ఆభరణాలపై కూడా రుణాలు ఇస్తామన్నారు. రుణమేళాను సద్వినియోగం చేసుకుని ప్రజలు, ఖాతాదారులు వారి అభివృద్ధితో పాటు బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఇల్లింద్ర సురేస్, అధికారి బంగారు రమేష్, సిబ్బంది కొత్తా సందీప్, కడప సైదులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

# శ్రీకంఠ మహేశ్వరస్వామి ఆలయ నిర్మాణ కమిటీ ఏర్పాటు

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః మండలంలోని పొనుగోడు గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠ మహేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం బుధవారం గౌడ కులపెద్దగౌడ్ ధర్మయ్యగౌడ్, ఉపగౌడ్,వీరబాబుగౌడ్ సమక్షంలో సంఘ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గరిడేపల్లి ప్రధాన రహదారి పక్కన నూతనంగా ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గౌడ కులస్తులు ప్రతి కుటుంబం నుండి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గౌడ కులపెద్దలు, గౌడ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

2హెచ్ఎన్ఆర్ 3 సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేస్తున్న మల్లిఖార్జున్‌రావు,యోహాన్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్ రావు,14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలపూడి యోహాన్‌లు కోరారు.బుధవారం మున్సిపాలిటి పరిధిలోని 14వ వార్డుకు చెందిన గడ్డం వెంకాయమ్మ, రాతికింది సావిత్రమ్మకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.66వేల విలువగ సిఎం సహాయనిధి చెక్కులను వారు లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం వారు అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఆపద సమయంలో వైద్య చికిత్సల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ఎంతో ఆర్థికంగా ఉపయోగపడు తుందన్నారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కార్యక్రమంలో రాతికింది వెంకన్న, సురభి గంగ పాల్గొన్నారు.

# మృదంగ ధ్వనుల కోసం 5వేలు బహూకరించిన దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలో రాఘవాపురం గ్రామంలో అంతరించిపోతున్న జానపద,కళారులను ప్రోత్సహించడానికి అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తన తండ్రి దొంతిరెడ్డి పెంటరెడ్డి జ్ఞాపకార్థం మృదంగ ధ్వనుల కోసం 5వేల రూపాయల ఆర్థిక సహాయం కళాకారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జక్కి నగేష్,జక్కి యాదయ్య,జక్కి నరసింహ,గుంటిమీది రవి,చంద్రయ్య,మూర్తి మైసయ్య,సిలువేరు యాదయ్య,రక్తని సంజీవ,బొందయ్య,ఆంజయ్య,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఉద్యోగాల సాధనకై జూలై 4న ఛలో సెక్రటేరియట్

## ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసి నోటిఫికెషన్స్ వేయాలి : డివైఎఫ్ఐ



మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసి ఉద్యోగాలకై నోటిఫికెషన్స్ వేయాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిర్యద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జూలై 4వ తేదిన జరిగే సెక్రటేరియట్ ముట్టడికి డివైఎఫ్ఐ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు యువతీ యువకులు హాజరై చలో సెక్రటరియేట్ ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ పిలుపునిచ్చారు. మిర్యాల గూడలో నిర్వహించిన డివైఎఫ్ఐ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు కేవలం గత ప్రభుత్వ నోటిఫికేషన్లతో కలిపి 55 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. ఇంకా 1,45,000 ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ను నామమాత్రంగా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. గత బిఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. స్పష్టమైన జాబ్ క్యాలెండర్‌ని ప్రకటించి అమలు చేయాలని, తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్స్ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ యువతకు ప్రతి ఒక్కరికి 4000 నిరుద్యోగ భృతిని ఇస్తామని చెప్పి నేటికీ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా అసలు నిరుద్యోగ భృతి అనే పేరు ప్రస్తావించకుండా నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అనేక ఆశలతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగులను నేడు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కాలం వెళ్లదీస్తుందన్నారు. గొప్ప గొప్ప ప్రచార ఆర్భాటాలు నిర్వహిస్తూ ప్రకటనలకే పరిమితమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాలకై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పి దరఖాస్తులను స్వీకరించి జూన్ రెండవ తేదీనే లబ్ధిదారులందరికీ నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నేటికీ ఏ ఒక్కరికి కూడా పథకాన్ని అమలు చేయకుండా, నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస పథకాన్నిఅమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా యూత్ డిక్లరేషన్ హామీలన్నింటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగాల సాధనకై ఈ నెల 4వ తేదీన జరిగే చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు పాతని శ్రీను, నాగేంద్ర ప్రసాద్, వదుద్,బిక్షం వినోద్, బాబు, ఆశీర్వాదం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సంతాప సభకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలోని జేయస్స్టార్ ఫంక్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నక్క శివ సంతాప సభకు విచ్చేసిన పెన్‌పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు తూముల సురేష్ రావు నక్క శివ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్క శివ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పార్టీ కార్యక్రమాలలో ఆయన చురుకుగా పాల్గొనే వారని అన్నారు. ఉమ్మడి అన్నారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఖబడ్దార్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

## కక్ష సాధింపు చర్యలకు పాల్పడే నైజం నీది, మీ టిఆర్ఎస్ ది



చండూరు, మేజర్‌న్యూస్ : కక్ష సాధింపు చర్యలకు పాల్పడి గతంలో రాజగోపాల్ రెడ్డి గ అభిమానుల ఉద్యోగాలు తీయించిన చరిత్ర మీది. ఇదే తోకల వెంకన్న దంపతులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని గతంలో ప్రెస్ మీట్ పెట్టారు. గ్రామ కంఠం భూమిని కబ్జా చేసి అక్రమంగా భవనం నిర్మిస్తే కోర్టు ఆదేశాల మేరకు అధికారులు భవనాన్ని తొలగించారు. ఆ విషయాన్ని తెలుసుకో కుండా అవాకులు చవాకులు పేలుతున్నారు. అవినీతి అక్రమాల విషయంలో ఎవరైనా ఒకటే.. బీసీ కార్డు వేసుకొని బదనాం చేస్తున్నావ్.. ఆరోజు బీసీ బిడ్డ అయిన నిన్నే మున్సిపల్ పీఠంపై కూర్చోబెట్టిన విషయాన్ని మరవద్దు ఎక్కడా లేని విధంగా మునుగోడు నియోజకవర్గంలో మండల అధ్యక్షులుగా, మార్కెట్ కమిటీ చైర్మన్లుగా, వివిధ ముఖ్య పదవుల్లో ఎక్కువ శాతం బీసీలే ఉన్నారు. కమిషన్ల కోసం కాంట్రాక్టర్లను వేధించిన హీన చరిత్ర మీది. మీ ప్రభుత్వంలో పనులు చేసి దగా పడ్డ కాంట్రాక్టర్లకు బిల్లులు ఇప్పించి అభివృద్ధి చేస్తున్న ఘన చరిత్ర రాజగోపాల్ రెడ్డిది. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని చండూరు మున్సిపల్ మాజీ చైర్మన్ తోకల వెంకన్న గ్రామకంఠం భూమిని అక్రమంగా కబ్జా చేసి నిర్మించిన భవనాన్ని కోర్టు ఆదేశాల మేరకు అధికారులు తొలగించడంతో దానిని రాజకీయం చేస్తూ చండూరు పట్టణంలో ఒక హైడ్రామా సృష్టించి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై అవాకులు చవాకులు అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి గట్టి కౌంటర్ ఇచ్చారు. చండూరు మండల చండూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు. కక్ష సాధింపు చర్యకు పాల్పడే చరిత్ర టిఆర్ఎస్ది కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిదని అన్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంటసత్యం టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేవలం రాజగోపాల్ రెడ్డి గారి అభిమానిని అని తన ఉద్యోగం తీసేసారని కానీ ఏరోజు కూడా మీరు కచ్చితంగా మీరు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతు న్నారని మేము చెప్పలేదని అన్నారు. ఈ రోడ్లన్ని మేము అధికారంలో ఉన్నప్పుడు మంజూరు చేయించి తీసుకొచ్చినవేనని గొప్పలు చెప్పుకుంటున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఇదే రోడ్డు పనులు చేసిన కాంట్రాక్టర్ ప్రభాకర్ రెడ్డికి బిల్లులు ఇవ్వలేని స్థితికి తీసుకొచ్చారని రాజగోపాల్ రెడ్డి వచ్చాక టిఆర్ఎస్‌కు చెందిన మనిషి అయిన కాంట్రాక్టర్ ప్రభాకర్ రెడ్డికి సుమారు 15 కోట్ల బిల్లులు ఇప్పించి అభివృద్ధిని ఆగకుండా ముందుకు తీసుకెళ్తున్నాడని అన్నారు చండూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి వెంకన్న అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా కబ్జా చేయడమే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించుకున్న భవనాన్ని కోర్టు ఆదేశాల మేరకు అధికారులు తొలగిస్తే బీసీని కాబట్టే నా పైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ చైర్మన్ తోకల వెంకన్న అనడం విడ్డూరంగా ఉందన్నారు చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓంకారం..ఇదే బీసీ వర్గానికి చెందిన నిన్ను ఆరోజు మున్సిపల్ చైర్మన్ ను చేసిన ఘనత రాజగోపాల్ రెడ్డిదేనన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎక్కడ లేని విధంగా మునుగోడు నియోజకవర్గంలో మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు వివిధ ముఖ్య పదవులు ఎక్కువ శాతం బీసీలకు కేటాయించిన ఘనత రాజగోపాల్ రెడ్డిదన్నారు. రాజగోపాల్ రెడ్డి దమ్ముంటే రా చూసుకుందాం అని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అంటున్నారని నీకు సమాధానం చెప్పడానికి రాజగోపాల్ రెడ్డి గారు అవసరం లేదు.. మేము చాలు సమాధానం చెప్పడానికి అని అన్నారు చండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్.. రాజగోపాల్ రెడ్డి గారి పేరు పలికే అర్హత కూడా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి లేదన్నారు.. మేము నిజంగా కక్ష సాధింపు చర్యలకు పాలు పడితే టిఆర్ఎస్ నాయకులు ఒక్కరు కూడా నియోజక వర్గంలో తిరగలేరని హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకు లు గంటసత్యం, చండూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకన్న, చండూరు పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు ఓంకారం పాల్గొన్నారు.

# ఘనంగా జగన్నాథుని రథయాత్ర

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో చింతపల్లి గ్రామంలో రాజరాజేశ్వర స్వామి దేవాలయం నుండి జగన్నాథుని రథయాత్ర ఘనంగా నిర్వహించారు. వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో జగన్నాథుని రథయాత్ర కార్యక్రమం నిర్వహించినట్లు చింతపల్లి సాయిబాబా గుడి చైర్మన్ మంచికంటి పావని ధనుంజయ గుప్తా, కమిటీ సభ్యులు తెలిపారు. వర్షం లెక్కచేయకుండా వందలాది మంది భక్తులు రథయాత్రలో పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## మంత్రి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని మంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆలయ ఈవో ఐఏఎస్ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ భాస్కరరావు మంత్రికి, ప్రభుత్వ విప్‌కు ఘనంగా స్వాగతం పలికి ఆలయంలోకి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఆలయ ఈవో వెంకట్రావు స్వామివారి ఫోటో, లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం అక్కడి నుండి నేరుగా యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలలో ఒకటైన ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకున్న దంపతులచే గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పట్టు వస్త్రాలు సమర్పించి మొదటగా ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకున్న వారికి పొట్టేలును బహుమతిగా ఇస్తానన్న హామీ మేరకు వారికి పొట్టేలును, పట్టు వస్త్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కొక్కటిగా ముందుకు తీసుకువెళ్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్వన్‌గా చేయనున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు త్వర త్వరగా నిర్మించుకోవడం ఆనందదాయకంగా ఉందని అన్నారు. ఇదేవిధంగా ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా కృషి చేస్తామని అన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధికి రావడం ఆనందంగా ఉందని ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రిగా మున్ముందు ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గుడిపాటి మధుసూదన్ రెడ్డి, బీర్ల శంకర్, అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, దుంబాల వెంకటరెడ్డి, సంజీవరెడ్డి, చీర శ్రీశైలం గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, బందారపు బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

చిట్యాల, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు చిట్యాల మున్సిపల్ కమిషనర్ డి శ్రీనివాసులును బుధవారం నాడు యూనియన్ బాద్యులతో కలిసి సార్వత్రిక సమ్మె నోటీసు ను అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే కేంద్ర బిజేపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) అధ్యక్షులు ఏనుగు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రుద్రవరం నర్సింహా, నాయకులు జడల నర్సింహా, జిట్ట నరేష్, బాకీ అండాలు, పులిగిళ్ళ పద్మ, జనపాల జ్యోతి, శోభ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలి

## – కొంపల్లి బిక్షపతి, రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం

భువనగిరి జిల్లా బ్యూరో



ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు ఆధ్వర్యంలో మోత్కూర్, అడ్డగూడూర్ మండలలలో వివిధ పాఠశాలలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ వివిధ కారణాలతో అనేక పాఠశాలలో పోస్టులు ఖాళీ అయినందున ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో 317 జీవోతో ఇబ్బంది పడిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని అలాగే ఎస్సీ ఎస్టీలకు పదోన్నతులు అడ్డంకిగా ఉన్న జీవో నెంబర్ 2 ను వెంటనే రద్దు చేయాలని అదేవిధంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు సంబంధించిన జి.ఓ నెంబర్ 342కి పూర్తి స్థాయిలో అమలు చేయుటకు అడ్డంకిగా ఉన్న 26559 మెమోని రద్దు చేసి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బోయ రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లెద్దు కరుణాకర్, వెంకటయ్య మండల నాయకులు మేడి వెంకటేశ్వర్లు, దర్శనం వెంకన్న, బండారు మల్లయ్య, యాదయ్య, వి.యాదయ్య, బొల్లెద్దు సరోజ, జక్కుల శ్రవణ్ కుమార్ ఎర్ర శంకర్, ఉట్కూరి మహేష్, కొనాని వెంకటేష్, ముక్కెర్ల నర్సింహ్మా, బొప్పని వెంకటేశ్వర్లు, కే.తిర్మలాదేవి, టీ.రవి.డి. తిరుపతి, ఎం.జయశ్రీ, కే.శ్రీనివాస్, రవికుమార్, లలితకుమారి, నరేష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను తక్షణమే పూర్తి చేయాలని

# తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేత

## – తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేత




మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ బుదవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో మునుగోడు ఇన్చార్జి తహసిల్దార్ నరేష్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు కట్ట లింగస్వామి, మిరియాల భరత్‌లు మాట్లాడుతూ గత సంవత్సరం రహదారి వెడల్పు పేరుతో ప్రహరీ గోడను కూల్చేశారని, వెంటనే గోడ నిర్మాణ పనులు ప్రారంభించిన నిర్మాణ పనులు నత్తనడకగా నడుస్తూయన్నారు. మళ్ళీ విద్యా సంవత్సరం పూర్తి అయినప్పటికీ కూడా ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి కాలేదని విమర్శించారు. నిత్యం అధికారుల, స్థానిక ఎమ్మెల్యే ఈ రహదారి వెంటనే ప్రయాణం చేస్తుంటారనీ, కానీ ఈ పాఠశాల ప్రహరీ గోడ వారికి కనిపించడంలేదని అవేదన వ్యక్తం చేశారు. ప్రహరీ గోడ నిర్మాణం లేకపోవడంతో పందులు మరియు కుక్కలు నిత్యం పాఠశాల పరిసరాల్లో సంచరిస్తున్నాయని వీటివల్ల విద్యార్థులకు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలియజేశారు. అదేవిదంగా రాత్రి సమయంలో ఆకతాయిలు పాఠశాల ఆవరణాన్ని అపరిశుభ్రం చేయడం వలన ఉదయం పాఠశాలలకు వచ్చిన విద్యార్థులు అసౌకర్యంగా ఉంటున్నారని దీన్ని తక్షణమే అధికారులు, పాలకులు పట్టించుకోని ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయటానికి వర్షాకాల సమయంలో ఆరుబయట చెట్ల కింద భోజనం చేయాల్సి వస్తుందని దీంతో అన్నంలో దుమ్ము దూళి పడటం వలన విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే డైనింగ్ హాల్ ఉపయోగంలోకి వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఈ సమస్యలపై అధికారులు స్పందించి పనులు ప్రారంభించాలని లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులలో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి నరేష్, యసరాని వంశీకృష్ణ, మండల ఉపాధ్యక్షులు యాట శ్రీకాంత్, నాయకులు యాదయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా చేతిలో తొత్తుగా మారిన నరేంద్రమోదీ

## – ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు

## – ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో అమెరికా కాన్సులేట్ ముట్టడి, భగ్నం, నేతల అక్రమ అరెస్ట్ చేసిన పోలీసులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : 140 కోట్ల ప్రజల ప్రయోజనాలను ట్రంప్‌కు తాకట్టు పెట్టిన మోడీ విధానాలు నశించాలని, అమెరికా చేతిలో ప్రధాని నరేంద్ర మోదీ తొత్తుగా మారిండని, భారతీయులపై అమెరికా దుర్మార్గ చర్యలు ఆపాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఛలో అమెరికా రాయబార కార్యాలయ(అమెరికన్ కాన్సులేట్) ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన నాయకులను బుదవారం మునుగోడు పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి మునుగోడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దివాళా కోరు ఉగ్రవాద ప్రేరేపిత దేశం పాకిస్తాన్ కు అమెరికా రెడ్ కార్పెట్ వేస్తూ తన సామ్రాజ్యవాద విష పోకడలను అనుసరిస్తుందని ధ్వజమెత్తారు. ఔర్ ఏక్ బార్ ట్రంప్ సర్కార్ అంటూ అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో మోడీ ట్రంప్ గెలుపు కోసం భారతీయులతో మీటింగ్ ఏర్పాటు చేసి ట్రంప్ ను గెలిపించాలని మోడీ కోరడం సిగ్గు చేటు అన్నారు. అనంతరం ఎన్నికల్లో గెలిచిన ట్రంప్ భారతీయులపై తన కర్కషాన్ని ప్రదర్శించాడన్నారు. ఇటీవల కాలంలో జరిగిన భారత్, పాక్ యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ నిసిగ్గుగా మీడియాకు చెప్పినా, మోడీ ఖండించలేదన్నారు. వాస్తవానికి అమెరికాలోని వైట్ హౌస్ లో ట్రంప్, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ ను ఆహ్వానించిన సందర్భంలోనే ,మన దేశ ప్రధానమంత్రి మోడీ ను ఆహ్వానించడం, మన ప్రధాని హాజరవ్వడం చూస్తే ట్రంప్ 140కోట్ల ప్రజలను అవమానించడమేనని వారు ధ్వజమెత్తారు.'మేరా భారత్ మహాన్' అని ఉపన్యాసాలు సందించే మోడీ గొంతు మాత్రం కనీసంగా కూడా పెగల్లేదని ఎద్దేవా చేశారు. మోడీ, బీజేపీ వల్ల 'వికసిత భారత్'లో నిరుద్యోగం భయంకర స్థాయికి చేరుకుందనీ విమర్శించారు. స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా నినాదాలు గాలిలో కలిశాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బండారు శంకర్, ఉపాధ్యక్షులు గోస్కొండ మల్లేష్, నాయకులు కట్కూరి లింగస్వామి, కట్ట దశరథ, గోపగోని ఉదయ్, అందుగుల నరేష్ పాల్గొన్నారు.

### డబ్బా కోట్లు తొలగించవద్దంటూ

# మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఉన్న డబ్బా కొట్లు, మండపం ఏరియాలో ఉన్న డబ్బా కోట్లను తొలగించి తమను రోడ్డున పడవేయ్యా వద్దు అంటూ చిరు వ్యాపారలు మున్సిపల్ కార్యాలయం ముందు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారస్తులు మాట్లాడుతూ తాము గత 30 సంవత్సరాలుగా చిన్న, చిన్న డబ్బా కోట్లు ఏర్పాటు చేసుకొని కుట్టుమిషన్లు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్నామని ఇప్పటికిప్పుడు ఖాళీ చేస్తే తాము ఎలా బతకాలని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ రాతపూర్వకంగా నూతనంగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్‌లో తమకు షాపులు కేటాయిస్తామని హామీ ఇస్తే సహకరించి ఖాళీ చేస్తామన్నారు. లేని పక్షాన బలవంతంగా ఖాళీ చేయించాలని చూస్తే అందరం కలిసి అడ్డుకుంటామన్నారు. కార్యక్రమంలో డబ్బి కోట్ల యజమానులు, పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# సుధా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి




కోదాడ, మేజర్‌న్యూస్ : సుధా బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. బుధవారం కోదాడ శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన రుణ మేళా కార్యక్రమాన్ని బ్యాంక్ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమం కొరకు తక్కువ వడ్డీకి అనేక రుణ పథకాలు అందిస్తున్నామని ఓపెన్ ప్లాట్లు, అపార్ట్‌మెంట్‌లు, ఇంటి విస్తరణకు, విద్యా, వ్యాపార, గృహ బంగారం, వాహన రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ల రుణాలతో పాటు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఉపాధి మార్గాలను పొంది ఆర్థికంగా స్థిరపడాలన్నారు. సుధా బ్యాంక్ తక్కువ వడ్డీకే అందిస్తున్న రుణాలను కోదాడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంకు కోదాడ బ్రాంచ్ మేనేజర్ చెన్నూరు రవికుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఇన్చార్జి మంత్రికి ఘన స్వాగతం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గమ్మ అమ్మవారి గుడి సెంటర్‌లో బుధవారం హైదరాబాదు నుండి నల్గొండకు వెళుతున్న నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌కు చిట్యాల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకుల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, బెల్లి సత్తయ్య,ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల పై అధికారులతో సమీక్ష సమావేశం

## ఎంపీ రఘువీర్, ఎమ్మెల్యే జయవీర్



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం నందు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ నిర్వహిస్తున్నటువంటి"ఉమ్మడి నల్గొండ జిల్లా అమలవుతున్న ప్రభుత్వ పథకాలపై అధికారులతో సమీక్ష సమావేశం"కార్యక్రమంలో ఇతర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఇతర శాసన సభ్యులు, ప్రభుత్వ అధికారులతోపాటు కలిసి పాల్గొన్న నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# కులాంతర వివాహ ప్రోత్సాహక నిధులు విడుదల చేయాలి

## - ఎస్సీ హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపరిచి నూతన భవనం నిర్మించాలి

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌నీ వినతి పత్రం అందజేసి వివరించిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

భువనగిరి జిల్లా బ్యూరో



జిల్లాలోని ఎస్సీ ప్రభుత్వ విద్యార్థినుల వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగుపర్చేందుకు నూతన భవనం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్‌ని బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ కలిసి వినతిపత్రం అందజేశారు. బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమానికి వెళ్తూ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ దర్శనానికి వచ్చిన మంత్రి లక్ష్మణ్‌ని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి భువనగిరి జిల్లా కేంద్రంలోని బెస్ట్ అవైలబుల్(బాస్) స్కీమ్ కింద ప్రైవేట్ స్కూలులో చదువుతున్న విద్యార్థులకు ఇవ్వవలసిన నిధులు గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉండడం వల్ల స్కూల్ యాజమాన్యాలు వాళ్ళు ఆర్థిక భారం మోయలేక ఎస్సీ విద్యార్థులకు ఆర్థిక భారంతో యూనిఫామ్ లు, బుక్స్, ఫీజులు, చెల్లించాలని విద్యార్థులపై వారి తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నందున తక్షణమే బెస్ట్ అవైలబుల్ (బాస్) నిధులను విడుదల చేయాలని, ఎస్సీ బాలికల వసతి గృహాలలో ఉన్న సమస్యలను వివరించారు. ఎస్సీ విద్యార్థుల పోస్టుమట్రిక్ స్కాలర్షిప్లను సైతం విడుదల చేయాలని అలాగే ఎస్సీ కులాంతర వివాహం చేసుకున్న వివాహితులకు రావలసిన ప్రోత్సహకం నిధులు లేక ఆగిపోయినందున వెంటనే వాటిపై దృష్టి సారించి నిధులను విడుదల చేయాలని మంత్రిని కోరారు. భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్సీ బాలికల వసతి గృహం నిర్మించేందుకు నిధులను విడుదల చేసి విద్యార్థుల సంఖ్యకు తగినన్ని గదులను అందుబాటులోకి తేవాలన్నారు. ప్రస్తుతం ఉన్న వసతి గృహాలలో సరైన సదుపాయాలు లేనందువల్ల విద్యార్థినులు అసౌకర్యానికి గురవుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహించి కావలసిన నిధులను విడుదల చేస్తానని హామీ ఇచ్చినట్లు మాజీ మున్సిపల్ చైర్మన్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం మహోత్సవం

భువనగిరి జిల్లా బ్యూరో



కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మనిమయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అమావాస్యని పురస్కరించుకొని శ్రీ సుదర్శన నరసింహ ఇష్టి హవనం అర్చక స్వాములు నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య కో క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఘనంగా డాక్టర్స్ డే

భువనగిరి జిల్లా బ్యూరో




ఐఎంఏ భువనగిరి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భువనగిరి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు న్యూ వివేర హోటల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ ఎస్టీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నల్గొండ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ అడ్లూరి లక్ష్మణ్ మరియు ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య డిసిపి అక్షాన్ష్ యాదవ్ ఆర్డీవో కృష్ణారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ మనోహర్ హాజరయ్యారు. భువనగిరి శాఖ అధ్యక్షుడు డాక్టర్ ప్రభాకర్మ, రియు కార్యదర్శి డాక్టర్ కృష్ణ చైతన్య, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఇందిరా, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ చావా రాజ్ కుమార్, శాధికారి డాక్టర్ కిరణ్, డాక్టర్ కరణ్, డాక్టర్ సుమంత్ ఆధ్వర్యంలో సీనియర్ వైద్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# సిగాచి కంపెనీ ప్రమాదం పై ప్రధానిది మొసలి కన్నీరు

## - సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య

భువనగిరి జిల్లా బ్యూరో




తెలంగాణ రాష్ట్రంలో సిగాచి కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన రెండు లక్షల నష్టపరిహారం ప్రకటించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొసలి కన్నీరు కారుస్తున్నారని దేశంలో అనేక సంఘటనలు జరిగితే పట్టించుకోని ప్రధాని సిగాచీ కంపెనీ ప్రమాదంపై స్పందించడం తెలంగాణ రాష్ట్ర రాజకీయ ప్రయోజనం కోసమేనని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు.బుధవారం ఆయన జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో మీడియాతో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాల కారణంగానే నేడు సిగాచి కంపెనీ బాధితులకు భరోసా లేకుండా పోయిందన్నారు. యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ చట్టాలను రద్దుచేసి రెండు లక్షల నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. బలమైన కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి కార్మికులకు భద్రత లేకుండా చేశారన్నారు.ఈ ప్రమాదంలో 46 మంది శవాలు మాత్రమే దొరికాయని ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ కంపెనీ ఎండి ఇప్పటివరకు స్పందించకపోవడం సరికాదన్నారు.సంఘటన జరిగిన తర్వాత రాష్ట్ర మంత్రులు,సీఎం సంఘటన స్థలాన్ని పరిశీలించి కోటి రూపాయల ఆర్థిక సాయం యాజమాన్యం మాత్రమే చెల్లిస్తుందని చెప్పటం హాస్యాస్పదమన్నారు.ఇప్పకైనా వెంటనే ప్రభుత్వం చనిపోయిన కార్మికులకు కోటి రూపాయలు, గాయపడి పనిచేయని వారికి యాబై లక్షలు తక్షణం చెల్లించి యాజమాన్యం నుండి ప్రభుత్వం వసూలు చేసుకోవాలని అన్నారు. కార్మికుల భద్రత విషయంలో బాధ్యత రైతంగా ఉన్న కంపెనీ ఎండిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రతిరోజు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏముందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నాయని బ్యారేజీలలో నిండుగా నీరు ఉంటే పెద్ద ఎత్తున ప్రమాదాలు జరుగునని అన్నారు. నీరులేక పోవడం వల్లనే ప్రమాదాలు తప్పినాయి అన్నారు. ప్రాజెక్టులు నాసిరకంగా నిర్మించి ప్రజల సొమ్మును బుగ్గిపాలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో పూర్తయ్యే అనేక ప్రాజెక్టులు ఉన్నాయని వాటిని పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు సాగు తాగునీరు అందించాలని అన్నారు. దేనికి పనికిరాని మూసి నీటిని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు కాలువల ద్వారా వినియోగిస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.మూసీ నది నీటిని శుద్ధి చేయాలని అన్నారు.ఇప్పటికైనా ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణ జలాలు అందించాలని సూచించారు.బస్వాపురం ప్రాజెక్టు తక్షణం నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని,గంధమల్ల ప్రాజెక్టులను పనులు వేగవంతం చేయాలని అన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కూడా నిధులు కేటాయించి పూర్తిచేసి లిఫ్ట్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ వంటి మండలాలకు కృష్ణా జలాలు అందేలా ప్రభుత్వము బాధ్యత తీసుకోవాలని వీరయ్య డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జల్లెల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ



చిట్యాల, మేజర్‌న్యూస్ : సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో బుధవారం చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన కూనూరు నర్సింహకు నిత్యావసర సరుకులను అందజేశారు. గాయాలతో ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య భజన మండలి వారికి సమాచారం అందజేయడంతో వారు నిత్యావసర సరుకులను బెల్లి సత్తయ్య తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి ఝాన్సీ, చందా నాగలక్ష్మి, చందా వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ తోపాటు పలువురు పాల్గొన్నారు.